క్లుప్తంగా

లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు

గోపవరం : మండలంలోని వల్లెరవారిపల్లె గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి పెంచలయ్య స్వామి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తుల దర్శనార్థం స్వామివారిని ప్రత్యేక అలంకరణలో ఉంచారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

చౌటపల్లెలో సీతారామచంద్ర ధ్వజ, శిఖర ప్రతిష్ట

బ్రహ్మంగారిమఠం: మండలంలోని దిరసవంచ పంచాయతీ చౌటపల్లెలో మూడురోజులుగా జరుగుతున్న సీతా రామచంద్రస్వామి ధ్వజ శిఖర ప్రతిష్ఠ మహోత్సవంలో శనివారం ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి పాల్గొని ప్రత్యే పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు నేలటూరు సుబ్బారెడ్డి, ఖాజీపేట తహసీల్దార్ వాకుమల్ల రమణారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల శాఖ అధ్యక్షుడు మేకల రత్నకుమార్‌యాదవ్, స్థానిక నాయకులు సుబ్బారెడ్డి, బొగ్గల సుబ్బారెడ్డి, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

రెండో రోజు రామాలయ ప్రతిష్ట వేడుకలు



ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

చాపాడు : నాగాయపల్లె గ్రామంలో జరుగుతున్న రామాలయ ప్రతిష్ట వేడుకలు శనివారం రెండో రోజు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ఆవుల రామచంద్రుడు శిష్య బృందంతో కోలాట ప్రదర్శన జరిగింది.

నేడు సీతారామ కల్యాణం..

రామాలయంలో ఆదివారం విగ్రహాలు ప్రతిష్ఠించడంతో పాటు ఉదయం 10గంటల నుంచి సీతారాముల కల్యాణం నిర్వహించనున్నారు. అలాగే న్యూ కేటగిరి వృషభ రాజములచే బండలాగుడు పోటీలు ఉంటాయని నిర్వాహకులు వైవీ సుబ్బారెడ్డి, జయరామిరెడ్డి తెలిపారు.

నేడు శివలింగ దర్శన శాంతి యాత్ర

ప్రొద్దుటూరు కల్చరల్ : మహా శివరాత్రి సందర్భంగా స్థానిక వైఎంఆర్ కాలనీలోని ఓంశాంతి సేవా కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు శివలింగ దర్శన శాంతి యాత్రను నిర్వహిస్తున్నట్లు బ్రహ్మకుమారి హేమ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యాత్ర వైఎంఆర్ కాలనీ, బొల్లవరంలోని వీధుల్లో విద్యార్థులు సైకిళ్లు, స్కూటర్లపై సాగుతుందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమానికి పట్టణ ప్రముఖులు హాజరవుతారని తెలిపారు.

బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరం

గోపవరం : శివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించే మల్లెంకొండేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. దేవదాయశాఖ, ఆలయ పాలక మండలి ఆధ్వర్యంలో ఈ ఏర్పాట్లు చేస్తున్నారు. బ్రహ్మోత్సవాలకు జిల్లాతో పాటు నెల్లూరు, ప్రకాశం, కర్నూలు జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలిరానున్నారు. అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు కొండపైన, కొండ దిగువ భాగాన ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు స్పెషలాఫీసర్ ఎం.నాగరాజ ఇప్పటికే అధికారులను ఆదేశించారు. ఏర్పాట్లను కూడా స్వయంగా పర్యవేక్షించారు.

జామియా మసీదు ఆస్తులను తేల్చాలి

ప్రొద్దుటూరు క్రైం : జామియా మసీదుకున్న పూర్తి స్థాయి ఆస్తులను తేల్చాలని మాజీ స్టేషన్ మాస్టర్ ఖాజామొహిద్దీన్ తెలిపారు. స్థానిక జామియా మసీదులో శనివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జామియా మసీదుకు చెందిన 7.50 ఎకరాలు సబ్‌డివిజన్లుగా విభజించి ఉందన్నారు. వీటిని జాయింట్ సర్వే నిర్వహించాలని ఆయన డిమాండు చేశారు. ఈ సర్వే చేయాల్సిన బాధ్యత పాత కమిటీ అధ్యక్షుడు బేపారి బషీర్‌దేనని చెప్పారు. సమావేశంలో షాహూర్‌బాషా, ఉప్పలూరు బాషాజాన్, ఇక్బాల్‌హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ



దుస్తులను అందుకున్న విద్యార్థులు

బ్రహ్మంగారిమఠం: పోరుమామిళ్లకు చెందిన ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ గీతా తోమస్‌రెడ్డి దంపతుల సహకారంతో బి.మఠం మండలంలోని జెడ్పీ ఉన్నతపాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నతపాఠశాల విద్యార్థులు 480 మందికి శనివారం చితంగా దుస్తులు పంపిణీ చేశారు. వీటిని సంస్థ ప్రతినిధి ఎల్. ప్రసాద్‌రెడ్డి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్లు, డ్రైనేజి కాలువలు నిర్మిస్తాం

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



సంక్షేమ బావుటా బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : రోడ్లు, డ్రైనేజి కాలువలను నిర్మిస్తామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె గ్రామ పంచాయతీలోని మత్స్యకాలనీ, రాజేశ్వరి కాలనీలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మత్స్య కాలనీలో ఎమ్మెల్యేతోపాటు ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు కాలనీల్లో పర్యటించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్దిదారులకు వివరించారు. ఈ సందర్భంగా రెండు కాలనీల్లో డ్రైనేజి, రోడ్లు నిర్మించాలని ప్రజలు అడిగారు. మసీదుకు, గంగమ్మ ఆలయానికి స్థలం కావాలని మత్స్యకాలనీ వాసులు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం పేదలందరికి సంక్షేమ పథకాలను అందిస్తోందని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం పేదలకు మేలు చేయలేదన్నారు. అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు చెప్పారు. రైతుల కోసం రైతుల భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ పెట్టిన ఘనత సీఎం జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లేల ఝాన్సీరాణి రాజారాం రెడ్డి, టీటీడీ పాలక మండలి సభ్యుడు టంగుటూరు మారుతిప్రసాద్, ఎంపీటీసీ పేరం సునీత బ్రహ్మానందరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకుడు కొనిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, ప్రొద్దుటూరు కోఆపరేటివ్ స్టోర్స్ డైరెక్టర్ గజ్జల కళావతి, గుమ్మళ్ల పద్మావతి, జిల్లా ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలు కొండా ధనలక్ష్మి, సోములవారి పల్లె సర్పంచ్ ప్రశాంతి, కౌన్సిలర్లు గరిశపాటి లక్ష్మీదేవి, రాగుల శాంతి, రావులకొల్లు అరుణ, ఇర్ఫాన్ బాషా, నాయకులు నిర్మల, పార్వతి, బండారు సూరి, జంగమయ్య, ఆటోనగర్ అసోసియేషన్ అధ్యక్షుడు నన్నేసాహెబ్, సచివాలయ అధికారులు, వలంటీర్లు పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యం

ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

బద్వేలు : నియోజకవర్గ అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యంగా తమ ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయిస్తున్నామని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన పోరుమామిళ్లలోని పార్టీ కార్యాలయంలో పలు అంశాలపై నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ అవినాష్‌రెడ్డి ప్రత్యేకాభిమానంతో రూ.వెయ్యి కోట్లకు పైగా నిధులు గత మూడేళ్లలో కేటాయించారని చెప్పారు. రోడ్ల అభివృద్ధి పనులకు రూ.100 కోట్లుపైగా నిధులు వచ్చాయన్నారు. ఇందులో ప్రధానంగా పోరుమామిళ్ల రహదారి విస్తరణకు రూ.24 కోట్లు కాగా మిగిలిన నిధులు తారు రోడ్ల నిర్మాణానికి వినియోగిస్తున్నామని చెప్పారు. బద్వేలు మున్సిపాలిటీలో రూ.180 కోట్లతో మౌలికవసతుల కల్పనకు సిమెంట్‌రోడ్లు, డ్రైనేజీ పనులు చేస్తున్నామన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు సన్నద్ధం

రానున్న ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు నాయకులు సన్నద్ధం కావాలని ఎమ్మెల్సీ గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. పార్టీ మద్దతు అభ్యర్థులు వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ అభ్యర్థి రామచంద్రారెడ్డి గెలుపునకు కృషి చేయాలన్నారు.

గడప గడపతో సమస్యల పరిష్కారం

గడప గడప కార్యక్రమంతో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి నిధులు మంజూరు చేస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలోని ఏడు మండలాలతో పాటు మున్సిపాలిటీల్లో దాదాపు 130కి పైగా రోజులు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధ నిర్వహించారని చెప్పారు. మిగిలిన పంచాయతీల్లో కూడా త్వరగా పూర్తి చేసేలా చూస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో బద్వేలు మున్సిపాలిటీ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ కల్లూరు రమణారెడ్డి, నాయకులు పుత్తా శ్రీరాములు, చాపాటి నారాయణరెడ్డి, కేశవరెడ్డిలతో పలువురు పాల్గొన్నారు.

రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలి



గృహసారథులకు కిట్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మన్, మున్సిపాలిటీ కన్వీనర్

బద్వేలు అర్బన్ : గత ఎన్నికల సమయంలో వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం ఏ విధంగా అయితే పనిచేశారో...రాబోయే ఎన్నికల్లో మళ్ళీ వైఎస్సార్‌సీపీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు గృహసారథులు ,సచివాలయ కన్వీనర్లు రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని మున్సిపల్ వైస్‌చైర్మన్ వై.గోపాలస్వామి, వైఎస్సార్‌సీపీ మున్సిపాలిటీ కన్వీనర్ ఈగయద్దారెడ్డిలు పేర్కొన్నారు. శనివారం స్థానిక సిద్దవటంరోడ్డులో విద్యానగర్, పూసలవాడ సచివాలయాల పరిధిలోని గృహ సారథులు, సచివాలయ కన్వీనర్‌లకు మా నమ్మకం నువ్వే జగనన్న కిట్లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు నిత్యం ప్రజల్లో ఉంటూ గత ప్రభుత్వ హయాంలో అందుతున్న పథకాలు, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అందుతున్న పథకాల మధ్య తేడాలను ప్రజలకు వివరించి వారిని చైతన్య పరచాలన్నారు. అలాగే రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరించాలని కోరారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ గుర్తింపు, న్యాయం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఆయా సచివాలయాల కన్వీనర్లు బాబు, రెడ్డయ్య, రజని, సంటెయ్యయాదవ్,హరి,చరణ్, ఖాదర్‌వలి, గృహ సారథులు పాల్గొన్నారు.

నేడు మల్లేపల్లెలో ఉచిత వైద్య శిబిరం

బ్రహ్మంగారిమఠం : మండలంలోని మల్లేపల్లె జెడ్పీ హైస్కూలులో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కడపలోని సన్‌రైజ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ అంకిరెడ్డిపల్లె విజయభాస్కర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ పి.రమ్యతారెడ్డి, డాక్టర్ ఎ.వంశీధర్, డాక్టర్ వి.ఎం.శంకర్‌రెడ్డి, కీళ్ల వ్యాధి వైద్యనిపుణులు యం మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ జగదీశ్వర్‌రెడ్డి, డాక్టర్ సతీష్‌రెడ్డి పాల్గొంటారన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని అన్ని సబ్ స్టేషన్ల పరిధిలో ఆదివారం ఉదయం 8 నుంచి 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఈఈ జి.శ్రీనివాసులరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

విద్యతో పాటు విలువలు నేర్పించాలి

కలసపాడు : పాఠశాలల్లో విద్యార్థులకు విద్యతో పాటు విలువలను నేర్పించాలని ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైంలోని సెయింట్ ఆంటోనీస్ పాఠశాల వార్షికోత్సవానికి ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఏపీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ చిత్తావిజయప్రతాప్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ముందుగా పాఠశాల యాజమాన్యం వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు అందిస్తున్న విద్యతో ఎంతో మంది ఉన్నత ఉద్యోగాలు, చదువులు చదువుతున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అంకన గురివిరెడ్డి, ఎంపీపీ బి.నారాయణయాదవ్, మాజీ ఎంపీపీ సూదారామకృష్ణారెడ్డి, రంగసముద్రం సర్పంచ్ చిత్తారవిప్రకాష్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సుదర్శన్, సింగిల్‌విండో అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, పాఠశాల ఫౌండర్ చిత్తాబాలిరెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ చిత్తారాజశేఖర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు చిత్తాప్రభావతి, కలసపాడు సర్పంచ్ శివలీల, ఎంపీటీసీ కుర్షీద్‌బేగం పాల్గొన్నారు.

పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

డీఈఓ దేవరాజు



మాట్లాడుతున్న డీఈఓ దేవరాజు

ప్రొద్దుటూరు కల్చరల్ : పబ్లిక్ పరీక్షల్లో పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాశాఖాధికారి సి.దేవరాజు పేర్కొన్నారు. శనివారం స్థానిక రాజబాట వీధిలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, తాళ్లమాపురం జిల్లా పరిషత్ హైస్కూళ్లను డీఈఓ సందర్శించారు. తాళ్లమాపురం జెడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న స్టడీ అవర్స్‌లో పాల్గొనాలని, పరీక్షల కోసం ప్రణాళిక రూపొందించుకుని సిద్ధం కావాలని పేర్కొన్నారు. 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ పాఠ్యాంశాల ఉపయోగం గురించి డీఈఓ వివరించారు. ట్యాబ్‌లను విద్యార్థులు ఉపయోగిస్తున్నారా లేదా, వాటి వల్ల ప్రయోజనం ఉందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ట్యాబ్‌లలోని పాఠ్యాంశాలను విద్యార్థులు అభ్యసించాలని సూచించారు. ఉపాధ్యాయులు ట్యాబ్‌లలోని పాఠ్యాంశాలను ఎంత శాతం బోధించింది ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. పాఠశాలలో లాంగ్వేజ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం, టీచ్ అట్ రైట్ లెవెల్ కార్యక్రమాలు ఎలా అమలవుతున్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మనబడి నాడు-నేడు పనులు ఎంత వరకు వచ్చాయని ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వై.గోపి నాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు, సీఆర్పీ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

గానబ్రహ్మ ఘంటసాలకు నివాళి



ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

బద్వేలు అర్బన్ : సంగీత సముద్రంలో మకుటాయమానమైన గీతాలను ఎన్నింటినో తెలుగుజాతికి అందించిన గానబ్రహ్మ పద్మశ్రీ ఘంటసాలవెంకటేశ్వర్‌రావు అని ఘంటసాల లలిత కళాపరిషత్ అధ్యక్షుడు, గాయకుడు ఎస్.ఎస్.దావూద్ పేర్కొన్నారు. శనివారం స్థానిక అశోక్‌నగర్‌లోని పద్మశ్రీ ఘంటసాల లలిత కళాపరిషత్ సంగీత విద్యాలయంలో అమరగాయకుడు ఘంటసాల 49వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అజరామరమైన ఘంటసాల గానామృతధారలలో అన్ని తరాల వారు తరిస్తున్నారనడానికి ప్రస్తుతం టీవీ ఛానళ్లలో వస్తున్న ఎన్నో సంగీత కార్యక్రమాలు రుజువుగా నిలుస్తున్నాయన్నారు. గాయకుడిగా, సంగీత దర్శకుడిగా ఆయన ప్రతిభ అనితరసాధ్యమైనదని, చిరస్మరణీయమైనదని కొనియాడారు. అనంతరం విద్యార్థులతో ఘంటసాల పాటలు పాడి ఘంటసాల ఆరాధనను విజయవంతం చేశారు. తొలుత ఘంటసాల చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఘంటసాల లలిత కళాపరిషత్ కోశాధికారి ఉమామహేశ్వరరావు, పోతులూరివీరబ్రహ్మేంద్ర సాహితీ పీఠం అధ్యక్షులు గానుగపెంట నరసింహులు, కళాపరిషత్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి ధ్వజ శిఖర ప్రతిష్ట మహోత్సవం



మూడిండ్లపల్లెలో నూతనంగా నిర్మించిన సీతారామాలయం

దువ్వూరు : మండల పరిధిలోని మూడిండ్లపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామ ఆలయంలో ధ్వజ శిఖర ప్రతిష్ఠ మహోత్సవం ఈనెల 12 నుంచి 16వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఇందులో భాగంగా 15న ఉదయం 10 గంటలకు గ్రామోత్సవం, చండీ హోమం, 16న సీతారామలక్ష్మణ ఆంజనేయ విగ్రహాలకు ప్రాణప్రతిష్ఠ, అనంతరం సీతారాముల కల్యాణం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఉంటుందని వారు వివరించారు.

ఎమ్మెల్యేను సన్మానించిన అధికార భాషా సంఘం సభ్యుడు



ఎమ్మెల్యే రఘురామిరెడ్డిని సన్మానిస్తున్న అధికార భాషా సంఘం సభ్యుడు తవ్వా వెంకటయ్య

చాపాడు : ఇటీవల అధికార భాషా సంఘం సభ్యుడిగా నియమితుడైన యువ రచయిత తవ్వా వెంకటయ్య శనివారం మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డిని కలిసి సన్మానించారు. తన నియామకానికి ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిల సహకారం మరువలేనిదని ఆయన తెలిపారు. తెలుగు భాషాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రచయితలు మూల మల్లికార్జునరెడ్డి, గజ్జల వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన పార్టీ మండల అధ్యక్షుడు

బ్రహ్మంగారిమఠం: బ్రహ్మంగారిమఠం మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడిగా నూతనంగా నియమితుడైన మేకల రత్నకుమార్ యాదవ్ శనివారం ప్రొద్దుటూరులోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బి.మఠం మండలంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, సింగిల్‌విండోఅధ్యక్షుడు సుబ్బారెడ్డి, నాయకులు రాజానాయుడు, పాలరామిరెడ్డి, మనోహరాచారి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

జగజ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా చేద్దాం

పోరుమామిళ్ల : దళిత జాతి ముద్దుబిడ్డ, రాజకీయ రంగంలో అత్యున్నత స్థానం భారత ఉపప్రధాని పదవిని అలంకరించిన బాబు జగజ్జీవన్‌రామ్ జయంతిని ఏప్రిల్ 5న ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు ఇప్పటి నుండే జరగాలని జగజ్జీవన్‌రామ్ ఆశయ సాధన సమితి అధ్యక్షులు సగిలి జాకబ్ పేర్కొన్నారు. శనివారం స్థానిక అంబేడ్కర్ భవన్‌లో జరిగిన మాదిగల ఆత్మీయ సమాలోచన సమావేశంలో ఆయన మాట్లాడారు. జగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకలపై సమావేశంలో కొన్ని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందన్నారు. పోరుమామిళ్లలో జగజ్జీవన్‌రామ్ విగ్రహ ఏర్పాటు, పదవ తరగతిలో నాలుగు మండలాల్లో ప్రథమ స్థానంలో వచ్చిన వారికి ప్రోత్సాహక బహుమతులు, డప్పు కళాకారులకు పోటీలు నిర్వహించడం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.

పేదల ఆకలి తీర్చడం ప్రశంసనీయం



క్యాంటీన్‌లో పేదలకు అన్నం వడ్డిస్తున్న చిత్తా బ్రదర్స్

బద్వేలు: పేదల ఆకలి తీర్చేందుకు మదర్‌థెరిస్సా ఫౌండేసన్, చిత్తా బ్రదర్స్ ఆధ్వర్యంలో రూ.5 లకే భోజనం క్యాంటిన్‌ను నిర్వహించడం ప్రశంసనీయమని, సంస్థ వ్యవస్థాపకులు చిత్తా రవి ప్రకాష్‌రెడ్డిని ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి అభినందించారు. పోరుమామిళ్ల పట్టణంలోని రంగసముద్రం సచివాలయం పరిధిలో ఎంఎఫ్‌టీ క్యాంటీన్ ఏర్పాటు చేసి ఏడాది పూర్తయిన సందర్భంగా శనివారం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాది కాలంగా రూ.5లకే 55243 మందికి భోజనం, ఉడికించిన గుడ్డుతో పెట్టామన్నారు. ప్రతి రోజు కనీసం రెండు వందల మందికిపైగా భోజనం పెడుతున్నామన్నారు. దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తామని చెప్పారు. కార్యక్రమంలో నిత్యం సహకరిస్తున్న ఎంటీఎఫ్ వలంటీర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో చిత్తా గిరి ప్రణీత్‌రెడ్డి, జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, ఎంపీటీసీలు కలవకూరి రమణ, మహబూబ్‌పీరా, నాయకులు మాలకొండయ్య, గంగన్న సురేష్, పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి నిత్యావసర వస్తువులు పంపిణీ

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలోని వీరబ్రహ్మేంద్రస్వామి వృద్ధాశ్రమానికి ఆర్‌కే హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ వారి సహకారంతో మీకోసం సేవా సమితి ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులను శనివారం రూరల్ సీఐ మధుసూదన్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆర్‌కే హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ సంస్థ సభ్యులు కువైట్‌లో పనిచేస్తూ ఇక్కడ సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. మీకోసం సేవా సంస్థ అధ్యక్షుడు పి.విష్ణువర్ధన్ ఆశ్రమానికి రూ.20వేలు విలువ చేసే నిత్యావసర సరుకులు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాపార వేత్త వేములపాటి సూర్యనారాయణరెడ్డి, అదరణ సేవా సంస్థ సత్యనారాయణ, అమ్మ సేవా సమితి శివశంకర్, ప్రొద్దుటూరు మదర్ థెరిసా సేవా వృద్ధాశ్రమం రాజేష్, వీరబ్రహ్మేంద్ర స్వామి ఆశ్రమ నిర్వాహకుడు సుబ్బరాయుడు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

కలసపాడు : పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లల విద్యాభివృద్ధి కోసం అడ్వాంటా సీడ్స్ కంపెనీ చేస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎగువ రామాపురం ప్రాథమిక, ఉన్నత పాఠశాల పాఠశాలల్లో చదువుతున్న 150 మంది విద్యార్థులకు అడ్వాంటా కంపెనీ ఆధ్వర్యంలో విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు చదువుతో పాటు సంస్కారం, విలువలు, క్రమశిక్షణ, పట్టుదల, సహాయం చేయడం వంటి మంచి గుణాలను అలవరుచుకోవాలని తెలిపారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. అడ్వాంటా కంపెనీ రీజనల్ మేనేజర్ ప్రవీణ్ మాట్లాడుతూ అన్ని దానాలలో కల్లా అన్నదానం గొప్పదంటారు, కానీ అంతకంటే విద్యాదానం గొప్పదని భావించి విద్యా సామగ్రిని అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు పవన్‌కుమార్‌రెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, నాగమణి, సురేష్, సునీల్, ఉపాధ్యాయులు సత్యనారాయణ, రామకృష్ణారెడ్డి, వెంకటసుబ్బయ్య, రాఘవేంద్ర, రమణారెడ్డి పాల్గొన్నారు.

లింగాలదిన్నెపల్లెలో సీసీ రోడ్డును పరిశీలించిన ఎంపీపీ



లింగాలదిన్నెపల్లెలో నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్డును పరిశీలిస్తున్న ఎంపీపీ

బ్రహ్మంగారిమఠం: మల్లేపల్లె పంచాయతీ లింగాలదిన్నెపల్లెలో చేపట్టిన సీసీ రోడ్డును శనివారం సాయంత్రం ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే లింగాలదిన్నెపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటించినప్పుడు గ్రామస్తులు గ్రామ చివరిలో సీసీ రోడ్డు కావాలని కోరారన్నారు. ఎమ్మెల్యే సచివాలయ నిధులు రూ.4లక్షలు విడుదల చేయడంతో పనులు ప్రారంభించారని తెలిపారు.

కేసుల్లో రాజీమార్గం ఉత్తమమైంది



కేసును పరిష్కరించి బాధితులకు చెక్కును అందజేస్తున్న సెకండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి రమేష్‌కుమార్



లోక్ అదాలత్‌లో భార్యభర్తల మధ్య రాజీ కుదుర్చుతున్న న్యాయమూర్తులు

ప్రొద్దుటూరు క్రైం : కోర్టు కేసుల పరిష్కారంలో రాజీ మార్గం ఎంతో ఉత్తమమైందని సెకండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి జి రమేష్‌కుమార్ తెలిపారు. స్థానిక కోర్టు కాంప్లెక్స్‌లో శనివారం జాతీయ లోక్‌అదాలత్‌ను నిర్వహించారు. లోక్‌అదాలత్‌లో 550 కేసులు పరిష్కారమైనట్లు అధికారులు తెలిపారు. కేసుల పరిష్కారం ద్వారా కక్షిదారులకు రూ. 9 కోట్ల 83 లక్షల 66 వేలు పరిహారంగా అందనుంది. వీటిలో ఎంవీ ఓపీ, సివిల్, ఎన్ఐ యాక్ట్, క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఐదు బెంచుల్లో లోక్‌అదాలత్‌ను నిర్వహించి న్యాయమూర్తులు కేసులను పరిష్కరించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు జి శివప్రసాద్ యాదవ్, కే రత్నప్రసాద్, ఆర్ హారిక, అనిల్‌కుమార్ నాయక్, లోక్ అదాలత్ మెంబర్ బి ఓబులేసు, సోషల్‌వర్కర్ ఆర్ శ్రీనివాసులు, న్యాయవాదులు ఎం కిరణ్‌కుమార్, జి నిర్మలాదేవి, ఎం లతా, బి రాజశేఖర్, ఎస్ఎండీ ఫిరోజ్, ఎం రమేష్‌కుమార్, ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు, బార్ అసోసియేషన్ మెంబర్లు వెంకటహరి, జి శ్రీనివాసులు, ఎస్‌కే రియాజుద్దీన్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 245 కేసులు పరిష్కారం

మైదుకూరు : మైదుకూరులోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 245 కేసులు పరిష్కారమయ్యాయి. న్యాయమూర్తి షేక్ ఖాజా మొయినుద్దీన్ సివిల్, క్రిమినల్ కేసుల్లో ఇరువర్గాలను విచారించి వారి అంగీకారం మేరకు రూ.70,39,607 విలువైన 245 కేసులను పరిష్కరించారు. లోక్ అదాలత్ సభ్యులు జేకే చారి, అనురాధా, ఏపీపీ వీరాంజనేయులు, ఏజీపీ జ్వాలా నరసింహశర్మ, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రవిశేఖర్, ఏవీ రమణ, సంయుక్త కార్యదర్శి దేవేంద్రకుమార్, కోర్టు సిబ్బంది రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బద్వేలు అర్బన్ : దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసులలో కక్షిదారులు తమ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవడం ఉత్తమ మార్గమని, ఇందుకు లోక్ అదాలత్ సహకరిస్తుందని అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్.సరస్వతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.కాశీవిశ్వనాధఆచారి, జుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ సోమేసులశివప్రసాద్ పేర్కొన్నారు. శనివారం స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగి సమయం వృధా చేసుకోకుండా కేసులు పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ సందర్భంగా మూడు బెంచిలను ఏర్పాటు చేసి 210 క్రిమినల్ కేసులు, 11 సివిల్ కేసులు చొప్పున మొత్తం 221 కేసులు పరిష్కరించారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ బెంచ్ మెంబర్‌లు, బార్ అసోసియేషన్ న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు.

సోమాపురంలో రామాలయ పునర్నిర్మాణానికి భూమిపూజ



సోమాపురంలో రామాలయ పునర్నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

చాపాడు: మండలంలోని సోమాపురంలో రామాలయ నిర్మాణానికి శనివారం తెల్లవారుజామున భూమిపూజ నిర్వహించారు. 100 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ రామాలయం శిథిలావస్థకు చేరుకోవటంతో గ్రామస్తులందరూ కలసి పునర్నిర్మించేందుకు చర్యలు తీసుకున్నా రు. ఈ నేపథ్యంలో శనివారం వేద పండితులు, గ్రామస్తుల మధ్య పూజా కార్యక్రమాలతో భూమి పూజ చేశారు. సుమారు రూ.20లక్షల వ్యయంతో ఆలయ నిర్మించనున్నట్లు ఆలయ నిర్మాణ నిర్వాహకులు తెలిపారు.